# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 01 పేజీలు - 6 సోమవారం 25 నవంబర్ 2024

# నూతన వధూవరులను ఆశీర్వదించిన స్పీకర్ గడ్డం ప్రసాద్,ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ), నవంబర్24: హైదరాబాద్ షాద్నగర్ ఎమ్మెల్యే శంకరయ్య మేనకోడలు వివాహ మహోత్సవ వేడుకకు ఆదివారం స్పీకర్ గడ్డం ప్రసాద్ తో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి.

# ఏడుపాయల వన దుర్గామాత సన్నిదిలో భక్తుల సందడి





తొలి అక్షరం/పాపన్నపేట నవంబర్ 24: పాపన్న పేట మండలంలోని పవిత్ర క్షేత్రమైన ఏడుపాయల వన దుర్గభవాని మాత సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొన్నది. భక్తులు మంజీరా నదిలోని వివిధ పాయల్లో పుణ్యాస్నానాలు చేసి దుర్గమాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమర్చానలు, తలనీలాలు, బోనాలు సమర్పించి మొక్కుకున్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయలకు తరలిరావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆలయ బందోబస్తు చర్యలు చేపట్టారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

తొలి అక్షరం/పాపన్నపేట నవంబర్ 24: మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవనీ ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు...ఆదివారం సాయంత్రం ఏడుపాయల కమాన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన 11మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.ఆయన మాట్లాడుతూ...వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆదివారం భక్తుల భద్రత దృష్ట్యా ఏడుపాయల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఏఎస్సై రమేష్, కానిస్టేబుళ్లు బస్వరాజు, వెంకటేష్, హెూంగార్డు మల్లేశం, తదితరులున్నారు.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 24: తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన హనుమాండ్ల వెంకట్ రెడ్డి (రిటైర్డ్ టీచర్) శనివారం రాత్రి మరణించగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి హనుమాండ్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి ఆయన భౌతికాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ..మృతుడు వెంకట్ రెడ్డి వేలాదిమందికి విద్యను అందించాడని, అనేకమందిని ఉన్నత స్థాయిలో ఎదిగేందుకు కృషి చేశాడని అన్నారు. ఆయన మృతి బాధాకరమన్నారు.ఈకార్యక్రమలో ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమరాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు ఇట్టే సోమిరెడ్డి,బిజ్జల వరప్రసాద్, ప్రతి కంఠం దేవేందర్ రాజు, తదితరులు పాల్గొన్నారు

# ప్రస్తుతము సమాజాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధులలో షుగర్ వ్యాధి ఒకటి

- అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్




తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 24: ప్రస్తుతము సమాజాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధులలో షుగర్ వ్యాధి ఒకటి అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్ అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వారు తొర్రూర్ పట్టణ కేంద్రంలో లో గల ఆదివారం యతి రాజారావు పార్కులో అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్ నవీన్ కుమార్ మాట్లాడుతూ..షుగర్ అధిగమించడానికి వ్యాయామము, ప్రతిరోజు ఉదయం నడక, దైవచింతన, ఒత్తిడిని తగ్గించుకోవడం చేసినట్లయితే షుగర్ వ్యాధి నుండి బయటపడవచ్చు అని, దీనిని నెగ్లెక్ట్ చేయకూడదని. షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నవారిని ప్రత్యేక మైన వైద్యులను కలవాల్సిందిగా సూచించారు. సామాజిక సమస్యలపై అవగాహన కల్పించడం తమకు తోచిన విధంగా సమాజానికి సేవ చేయడమే లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ లక్ష్యం అని దానికనుగుణంగా లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ సేవ చేస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లయన్ రమేష్, కోశాధికారి లయన్ శంకర్, లయన్ రవీందర్ రెడ్డి జలీల్, తదితరులు పాల్గొన్నారు.

# శిల్పా రామంలో శ్రీ రామగిరి కళాకారులు అదుర్స్..





తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 24: హైదరాబాద్ శిల్పారామం వేదికగా నిర్వహించిన , లోకమంతన్2024,కార్యక్రమంలో జానపద కళాకారులు ప్రదర్శించి జానపద కళారూపాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ రాష్ట్రాల కవులు కళాకారులు సాహిత్యం జానపద కళా ప్రదర్శనలు జరిగాయి,ఇందులో భాగంగానే శ్రీరామగిరి కళాకారులు పాల్గొని వారితోపాటు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన వచన కవి జానపద కళాకారుడు వివేకానంద సాంస్కృతిక సమితి అధ్యక్షులు బొమ్మిడి వినోద్ రెడ్డి పర్యవేక్షణలో ఈ నెల 21 నుండి 24వ తేదీలలో శిల్పారామంలో జరిగిన మన దేశ సాంస్కృతిక పండగ కు ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు గూడూరు మనోజ మెట్టు వెంకటనారాయణ వారి సారథ్యంలో 14 మంది శ్రీరామగిరి మహిళా కోలాట కళాకారులు తమ ప్రదర్శనలను ప్రదర్శించడం ఎంతో ఆనందదాయకంగా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమాలుకి హైదరాబాదులో జరగడం మా అదృష్టంగా భావిస్తున్నామని సీనియర్ జానపద కళాకారులు,అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆదూరి కళాధర్ రాజు కళాకారులను ఈసందర్భంగా అభినందించారు.కళాకారులు దేశ బోయిన హైమ, యాకలక్ష్మి వెంకటలక్ష్మి ,మంజుల, మమత అనసూయ,తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ మీడియా వరంగల్ ప్రెసిడెంట్ ఆడెపు సాగర్‌ను పరామర్శించిన ఉమ్మడి వరంగల్ జిల్లా డీజేఎఫ్ సభ్యులు



తొలిఅక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 24( వరంగల్): గత కొద్ది రోజుల నుండి అనారోగ్యం తో బాధ పడుతూ ఎం జి యం లో చేరిన వరంగల్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెసిడెంట్ ఆడెపు సాగర్ ను కలిసి తన యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని దేవుణ్ణి వేడుకొన్నారు ఈ కార్యక్రమం లో డీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోరుపాక రాజు, హన్మకొండ జిల్లా అధ్యక్షులు కాసుల శ్రీనివాస్,వరంగల్ జిల్లా అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్,గ్రేటర్ వరంగల్ డీజేఎఫ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పోశాల బిక్షపతి గౌడ్, డీజేఎఫ్ రాష్ట్ర కో -కన్వీనర్ కె నరేష్,ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఆదిల్, ఉధ్యక్షులు పెద్దోజు శ్రీనివాస్, కోశాధికారి కందుకూరి కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు నార్లగిరి మహేందర్, చీకటి సతీష్, సూరాసి రాజు, మాదారపు శ్రీనివాస్, కూస సుదర్శన్ పాల్గొన్నారు.

# భక్తి భావం ప్రతి ఒక్కరికి ఉండాలి

- పాటిమీద గుడి పూజారి శివ అయ్యగారు



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 24: భక్తి భావం ప్రతి ఒక్కరికి ఉండాలి అని పాటిమీద గుడి పూజారి శివ అయ్యగారు అన్నారు. ఆదివారం తొర్రూర్ పాటి మీద గుడి అయ్యప్ప స్వాములకు ఉదయం 45 లీటర్ల పాలు అయ్యప్ప లకు పోశారు కేశెట్టి శ్రీను స్వామి (పల్లవిమెస్ ) ఈ సందర్భంగా ఆలయ పూజారి శివ అయ్యగారు మాట్లాడుతూ..కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములు దీక్షలో ఉన్నారు.వారికి ప్రతి రోజు ఉదయం 6.30కి సాయంత్రం 6.30 కి హారతి ఇస్తున్నాము రాష్ట్ర ములో ఏగుడిలో కూడా అందరు కలిసి భజన చేసి ఒకే సారి అందరికి హారతి తీసుకోవడం ఎక్కడ లేదు అని అన్నారు. మన గుడిలో మాత్రమే ఇస్తున్నాము అన్నారు. ప్రతి ఒక అయ్యప్ప స్వాములు క్రమ శిక్షణాలో 41.రోజులు దీక్ష పూర్తి చేసి అయ్యప్ప దర్శనము చేసుకోవాలని వారికి అయ్యప్ప అసిస్సులు ఉండాలని కోరడం జరిగింది. వీరిలో అయ్యప్ప గురుస్వాములు దేవరకొండ క్రిష్ణప్రసాద్ స్వామి,శోభన్ స్వామి, ఈశ్వర్ స్వామి, సాయికృష్ణ స్వామి,దేవరకొండ విజయ భాస్కర్ రావు స్వామి, కిరణ స్వామి, క్రిష్ణవంశీ స్వామి,శ్రీనుస్వామి,శ్యామ్ రెడ్డి స్వాములు, మోటం శివ స్వామి,సుమారుగా 500 స్వాములు ఉన్నారు

# నిర్లక్ష్యానికి నిదర్శనమిస్తున్న ఎంపీడీవోను తక్షణమే తొలగించాలి: కెవిపిఎస్ డిమాండ్

- ప్రజా సమస్యలపై పట్టింపు లేదు
- కింది స్థాయి అధికారుల మీద పర్యవేక్షణ లేదు

తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 24: నరసింహుల పేట మండల కేంద్రంలో పంచాయతీరాజ్ శాఖ డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవోను తక్షణమే విధుల నుంచి తొలగించాలని కెవిపిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు కూరంది సురేష్ మందుల యాకూబ్ డిమాండ్ చేశారు ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల అభివృద్ధిపై నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు ఆగస్టు సెప్టెంబర్ నెలలో అకాల వర్షాలు కురువగా మండలం మొత్తం అప్పన్న హస్తం కోసం ఎదురుచూస్తూ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మండల మొత్తం పర్యవేక్షిస్తూ కిందిస్థాయి అధికారులకు సలహాలు సూచనలు చేయవలసి ఉండగా కనీసం జాడ పత్త లేకపోవడం ఆమె నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. అకాల వర్షాలతోటి గ్రామాలలో శానిటేషన్ కరువు అయింది అని సదరు ఎంపీడీవోకు విన్నవించిన కనీసం సమాధానం లేకపోవడం విడ్డూరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను కూడా పరిశీలించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంపీడీవో గారిని తక్షణమే విధుల నుంచి తొలగించి నర్సింహులపేట మండల కేంద్రానికి నూతన ఎంపీడీవో గారిని నియమించవలసిందిగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో కలెక్టర్ గారిని కోరుతున్నాము. మండల అభివృద్ధిపై ఇంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న సంబంధిత ఎంపీడీవో గారిని తక్షణమే విధుల నుంచి తొలగించకుంటే కెవిపిఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు ప్రభుత్వ కార్యాలయం ముట్టడికి వెనుకడబోమని హెచ్చరిస్తున్నాము.

# నిరుపేద కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండ



తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 24:మండలం లోని పడమటిగూడెం గ్రామంలో గత కొంతకాలంగా రెండు కిడ్నీలు ఫెలై అనారోగ్యంతో బాధపడుతూ బాధ వెంకన్న అనే వ్యక్తి మృతి చెందినాడు. అతని కుటుంబం చాలా నిరుపేద కుటుంబము కావడంతో అతని కుటుంబానికి పడమటి గూడెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ తరపున మాజీ గ్రామపార్టీ అధ్యక్షుడు దారం వేదయ్య మరియు బిఆర్ఎస్ నాయకులు మేకల వెంకన్న కొంతమందికలిసి 5వేల రూపాయల ఆర్థిక సహాయం మరియు 125 కేజీలు సన్న బియ్యం అందజేయడం జరిగింది. గతంలో ఎన్నో కుటుంబాలకు సేవ చేసాము, మరియు ఇకముందు కూడా గ్రామంలో ప్రతి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరఫున అండగా ఉంటామని పార్టీ శ్రేణులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు చిమ్ముల వెంకట్ రెడ్డి , మరియు మండల యూత్ ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీశైలం , బిఆర్ఎస్ నాయకులు కుంభాల లింగయ్య,పాతూరి వెంకటరెడ్డి, అలవాల యాకన్న , చిదిమిళ్ళ యుగేందర్ ,అబ్దుల్ రెహమాన్, పిట్టల లింగయ్య మరియు గ్రామస్తులు ఓర్సు రమేష్,చిడిమిళ్ళ ఆనంద్, బాధ వెంకన్న, భూక్యా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ ఆఫీసులలో సమాచార హక్కు చట్టం బోర్డులను నియమించాలి

- వరంగల్ జిల్లా (లైవ్) అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్




తొలి అక్షరం/నెక్కొండ,నవంబర్ 24: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ఆఫీసులలో సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేయాలని కోరనైనది.ప్రభుత్వ కార్యాలయాల్లో 2005 సమాచార హక్కు చట్టం బోర్డులను నియమించాలని ఆయా ఆఫీసులలో సమాచార అధికారి పేరు వ్రాసి పెట్టాలని నెక్కొండ మండల పరిధిలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కు లంబాడి ఐక్యవేదిక (లైవ్ )వరంగల్ జిల్లా అధ్యక్షుడు మాలోతు దేవేందర్ నాయక్ జాదవ్ కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినప్పుడు ఏ అధికారిని సమాచారం అడగాలో పౌరులకు తెలిసే విధంగా బోర్డులను ఏర్పాటు చేయడమే కాకుండా వారి ఫోన్ నెంబర్లను రాసేలా చూడాలని, వారి కార్యాలయంలో వారి టేబుల్ ముందు కూడా వారి,వారి హెూదాలను వారు పని చేసే పోస్టులను వారి పేర్లను కూడా నేమ్ బోర్డులుగా ఏర్పాటు చేసుకునేలా, చర్యలు చేపట్టాలని, అలా చేసినప్పుడే ప్రజలకు సమాచారం పూర్తిగా అందించడం జరుగుతుందని,ఆయన అభిప్రాయపడ్డారు.మండలంలో వివిధ ఆఫీసులలో కూడా ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని ఆయా శాఖ అధికారులను కోరారు.

# నేడు కేటీఆర్ మహా ధర్నా కార్యక్రమ సన్నాహక సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు


● నేటి మహాధర్నాకి పార్టీ శ్రేణులు, గిరిజన లంబాడీలు తరలిరావాలన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

**తొలి అక్షరం/పెద్దవంగర, నవంబర్ 24:** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రేవంత్ నువ్వు అబద్ధాలు.. మోసపు మాటలతో అధికారం లోకి వచ్చిన ముఖ్యమంత్రివి అబద్దాలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఇంకా అబద్ధాలతోనే కాలం గడుపుతున్నారు.లగచర్ల లో జరిగిన ఘటనపై మాట మార్చిన రేవంత్ సర్కార్తన సొంత నియోజకవర్గ లగచర్ల రైతుల భూములు ఆక్రమించుకునే ప్రయత్నం చేసిన రేవంత్ సర్కారికి అక్కడి రైతులు గట్టిగానే సమాధానం చెప్పడంతో వారికి అండగా కేటీఆర్ చేపట్టిన మహా ధర్నాకి భయపడి మాట మార్చిన రేవంత్ రెడ్డి అక్కడ ఏర్పడేది ఫార్మాసిటీ కాదు ఇండస్ట్రియల్ కారిడార్ అనే మాట మార్చిన రేవంత్ రెడ్డి ప్రజలను ఇప్పటికీ అబద్దాలతోనే మోసం చేస్తున్నాడు తన సొంత నియోజకవర్గ ప్రజలను నేనెందుకు



ఇబ్బంది పెడతానడానికి సిగ్గు లేదాకనీసం ఇప్పటికైనా ఆ ప్రజలకు ఇంత ఇబ్బంది జరుగుతుంటే ఒక్కసారైనా వాళ్ళని కలిసారా వాళ్లతో మాట్లాడారా ఇప్పటికీ కూడా ఆ భూములపై కన్నేసి మాట మార్చరే కానీ రైతులకు ఇబ్బంది అయితే ఆ భూములను తీసుకోము అని ఒక్క మాట అయినా మాట్లాడారాఅక్రమంగా రైతులపై మా నాయకుల పై పెట్టిన కేసులు ఎత్తేసి వారికి మా పోరాటం ఆగదు.ఈ ప్రభుత్వం వచ్చాక రైతులపై గిరిజన లంబాడీలపై జరుగుతున్న దాడులు ఎక్కువయ్యాయి.కెసిఆర్ గారిని బయటకు రావాలి రావాలి అంటున్నావు కనీసం కేటీఆర్ గారు హరీష్ రావు గారి తిరిగితేనే నువ్వు తట్టుకోలేకపోతున్నావు. కనీసం కేటీఆర్ గారు మహాధర్నా అని ప్రకటిస్తేనే దానికి భయపడి పర్మిషన్లు రాకుండా చేసి మమ్మల్ని ఏదో భయపెట్టాలి అనుకుంటున్నావు మాకు ఈ పోరాటాలకు ఏం కొత్త కాదు ఖబర్దార్ ఇకనైనా నీ తీరు మార్చుకో మార్పు మార్పు అంటున్నావు గా ముందు నీలో మార్పు తెచ్చుకో ప్రజలకు ఏదైనా బాగుపడే పని చెయ్ ప్రజా పాలన అంటివి ప్రజలను గాలికి వదిలేసి నువ్వు మాత్రం గాలి మోటర్ లో ఎక్కి ఢిల్లీలో చక్కర్లు కొట్టబడితివి అని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య . ప్రధానకార్యదర్శి శ్రీరామ్ సంజయ్.పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**తొలిఅక్షరం/నర్సంపేట, నవంబర్ 24:** నియోజకవర్గంలో ని పాపయ్యపేట గ్రామంలో మండల యువ మోర్చ నాయకులు వంశీకృష్ణ – కావ్య నూతన దంపతుల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి.ఈ కార్యక్రమం లో చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, పట్టణ ఎస్టీ మోర్చ అధ్యక్షులు బాణోత్ రాజేందర్, మండల సోషల్ మీడియ ఇన్చార్జి కీసరి సాంబరాజు, మండల సీనియర్ నాయకులు కంధాల చంద్రమౌళి, మరాఠీ ఉప్పలయ్య, కొండ్లె లక్మినర్సయ్య, మామిడాల రమేష్, మురారి విజయ్ కుమార్, మెరుగు యకయ్య, నారాయణ, నాగన్న యువ మోర్చ నాయకులు, పార్టీ నాయకులు యువకులు, పాల్గొన్నారు.

# 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

● వరంగల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మాంకాల యాదగిరి

**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే 134వ,వర్ధంతి మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ,వర్ధంతి లను ఘనంగా నిర్వహించాలి.తెలంగాణ రాష్ట్రఅంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి కోరడం జరిగింది.వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ వల్లందాస్ వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలోని కార్యక్రమానికి వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి హాజరై మాట్లాడుతూ ఈనెల 26న, 75 వ,భారత రాజ్యాంగ దినోత్సవాన్ని , ఈనెల 28న, మహాత్మ జ్యోతిరావు పూలే 134వ,వర్ధంతి, డిసెంబర్ 6న, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ, వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని, భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అనే జెండా ఆవిష్కరణ చేయాలని, రాజ్యాంగ పీఠిక, విద్యా సంస్థల్ల, యువజన సంఘాల ఆధ్వర్యంలో చదివి వినిపించాలని, ప్రతిజ్ఞ చేయాలని మహనీయుల వర్ధంతి వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని భారత రాజ్యాంగమే ఈ దేశానికి దిశా నిర్దేశం అని, భారత రాజ్యాంగం లేనిదే పరిపాలన లేదన్నారు,యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని చైతన్య పరచాలన్నారు. కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది.పర్వతగిరి పట్టణ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, జిల్లా ధర్మయ్య, దండంపెల్లి సైదులు, హర్షం దర్గా స్వామి, బొట్ల వెంకటేశ్వర్లు, బానోత్ భాస్కర్ నాయక్, రామావత్



దీప్లా నాయక్, బొట్ల ప్రభాకర్, మురళి, యాకోబ్, కుమారస్వామి, గొలుసుల యాకయ్య యాదవ్, దశ్రు నాయక్ లు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన కార్యక్రమం



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 24:** వరంగల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరంలో కూడా కార్తీకమాసాన్ని పురస్కరించుకుని కార్తిక మాస వన భోజన కార్యక్రమంలో నెక్కొండ మండలం నుండి వరంగల్ జిల్లా అధ్యక్షులు దుబ్బా శ్రీనివాస్, తో పాటు నెక్కొండ మండల పి,ఏ,సి,ఎస్ చైర్మన్ మారం రాము, తాటిపల్లి శివకుమార్, నెక్కొండ మండల సీనియర్ పాత్రికేయ మిత్రులు ప్రజాపక్షం విలేకరి దేసు లక్ష్మణ్ లు పాల్గొనడం జరిగింది.

# ధోణగుట్ట లక్ష్మీనృసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్24:** హంటర్ రోడ్డు, శాయంపేట లోని దొణగుట్ట శ్రీ శ్రీ శ్రీ త్రివేదాద్రి సంతోష లక్ష్మీనృసింహ స్వామి వారిని ఆదివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ప్రత్యేక పూజ కార్యక్రమాలు స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ ఆవరణ లో నిర్మించుకుంటున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ మామిండ్ల రాజు,మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు,సత్తు రమేష్, పున్నం చందర్, సత్తు సరేష్,పిండి రమేష్,ఆలయ కర్త జిబిబి సత్యవతి, కనుకుంట్ల కృష్ణ,పార్టీ నాయకులు,కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం

● తలసేమియా బాధితులకు అండగా నిల్చిన క్రెడాయి సంస్థను అభినందించిన ఎమ్మెల్యే నాయిని ● వరంగల్ యూత్ క్రెడాయి ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం ప్రారభించిన ఎమ్మెల్యే నాయిని




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్24:** భవన నిర్మాణాలతో పాటు సామజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రెడాయి సంస్థ సభ్యులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అభినందించారు.ఆదివారం రోజున హనుమకొండలోని ఆవరణలో వరంగల్ జిల్లా క్రెడాయి సంస్థ యూత్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలనీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆరోగ్యావంతమైన సగటు మానవులు ఏడాదిలో కనీసం నాలుగు సార్లు రక్తదానం చేయాలనీ కోరారు. భవన నిర్మాణ రంగంతో పాటు ఇటువంటి సామజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రెడాయి సంస్థ సభ్యులను అభినందించారు. టీపీసీసీ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు,క్రెడాయి సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి,కోశాధికారి జగన్,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ విజయ్ చందర్ రెడ్డి,జిల్లా ధ్యక్షులు తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు నాయిని అమరేందర్ రెడ్డి,అమర్ శాఖమూరి,ఎన్.రవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జె.మనోహర్ సంయుక్త కార్యదర్శులు రజినీకాంత్, రాజేందర్ రెడ్డి,కోశాదిఖారి వెంకట మల్లారెడ్డి,బిళ్ళ రమణ రెడ్డి,యూత్ సభ్యులు హర్ష,రోహిత్,ఏక సాయి,ఉదయ్,సందీప్, శాంతాన్ పాల్గొన్నారు.

# నర్సంపేట కోర్టులో ఈ సేవా కేంద్రం ప్రారంభం


● వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్24:** వరంగల్ జిల్లా నర్సంపేట కోర్టులో ఈ–సేవ కేంద్రం ప్రారంభోత్సవం జరిగింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.నరసింహ రావు, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే వీడియో లింకేజ్ ద్వారా ప్రారంభించడం జరిగింది.ఈ–సేవా కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ,వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్,న్యాయమూర్తి కె.చండీశ్వరీ దేవి,నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టపాక రవి,కార్యదర్శి సిలువరు కిరణ్ కుమార్,ఏ.జి.పి.లు కె సంజయ్ కుమార్,బి శివ, న్యాయవాదులు కొమ్ము రమేష్ యాదవ్,మోటురి రవి,నారగోని రమేష్,ఠాకూర్ సునీత,బోట్ల పవన్,నాగుల రమేష్,అశోక్,వీరేష్,స్రవంతి,దాస్యం రంగనాధ స్వామి,తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.అనంతరం మహిళా కారాగారాన్ని న్యాయమూర్తులు సందర్శించి,అక్కడి మహిళా ఖైదీలతో చర్చించారు.ఖైదీల ఆరోగ్య,వ్యక్తిగత పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సలహాలు సూచనల కొరకు న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించాలని తెలిపారు.



# పదేళ్లలో జరగని అభివృద్ధి ఏడాదిలో పూర్తి చేస్తున్నాం

- విద్య, వైద్యా రంగాల్లో కూడా తొలి ప్రాధాన్యతగా పనులు చేస్తున్నాం
- మా కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదు
- తప్పు చేస్తే మా పార్టీవారైనా ఉపేక్షించేది లేదు
- పార్టీ కష్టకాలంలో వెంట ఉన్న ప్రతి ఒక్కరిని కాపాడుకుంటా
- సంయమనం పాటిస్తే అన్ని మంచి రోజులే
- ట్విట్టర్ వేదిక జరిగిన మీటింగ్ లోఎమ్మెల్యే నాయిని



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్24:** పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో వెంట నిలబడిన ప్రతి ఒక్కరినికి సమయనుకూలంగా సమూచిత స్థానం కల్పిస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన ట్విట్టర్ (X) వేదికగా నిర్వహించిన మీటింగ్ (స్పేస్ )లో ముఖ్య అతిథిగా పాల్గొని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో గడిచిన ఏడాది కాలంగా జరిగిన అభివృద్ధి, సంక్షేమం పట్ల సుధీర్ఘంగా చర్చించారు. అక్రమంగా సంపాదించినా ధన దాహంతో ప్రతిపక్షాలు సోషల్ మీడియాను వేదికగా చేసుకుని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను ప్రక్కదోవ పట్టిస్తున్న విషయాన్నీ గుర్తు చేశారు. యూట్యూబ్ ఛానల్ ల ద్వారా అవాస్థవాలను వాస్తవాలుగా చిత్రికరిస్తూ ప్రజా ప్రభుత్వ ప్రతిష్టను దిగజారుస్తున్నారని,ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతిపక్ష పార్టీల వైఖరిని సామజిక మధ్యామల వేదికగా ఎప్పటికప్పుడు ప్రజల్లో విసతృత ప్రచారం చేయాలనీ దిశనిర్దేశం చేశారు.ఎమ్మెల్యే గా గెలిచినా తరువాత మహా నగర అభివృద్ధికి గతంలో కంటే అధిక నిధులను కేటాయించిన విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలాని కోరారు.గత ప్రభుత్వ హయాంలో వెళ్లిన స్మార్ట్ నిధులను తిరిగి తీసుకుని వచ్చి ఉపయోగిస్తున్నామని ఇప్పటికే 84కోట్ల నాయిమ్ నగర్ బ్రిడ్జి, 60కోట్ల స్మార్ట్ సిటీ అభివృద్ధి, 30కోట్ల తో భద్రఖాళీ అమ్మవారి మాడ విధుల అభివృద్ధి, 6కోట్లతో గోకుల్ నగర్ జంక్షన్ నుంచి రాజాజీ నగర్ వరకు సైడ్ డ్రైన్, 28కోట్లతో నూతన పాలిటెక్నిక్ భవన నిర్మాణం, 50కోట్లతో వర్షాల వలన దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు, 10కోట్ల సీడీపీ నిధుల అభివృద్ధి,90కోట్లతో కాళోజి కాలక్షేత్రం నిర్మాణం,2కోట్లతో బాలసముద్రం నూతన బిటి రోడ్డు నిర్మాణం, 15కోట్లతో ప్రధాన కూడలిలా (జంక్షన్ )ల అభివృద్ధి ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ప్రత్యేక ద్రుష్టితో రెండవ అతిపెద్ద రాజధానిగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేస్తున్న విషయాన్ని, ఇటీవలే ప్రకటించిన 4170,కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ, 205కోట్లతో మామూనూరు విమానాశ్రయం ఏర్పాటుకు భూ సేకరణ,గ్రేటర్ వరంగల్ నగర అభివృద్ధికి కేటాయించిన 180కోట్ల నిధులు, నూతన మున్సిపల్ భవనానికి 34కోట్లు, ఇన్నర్ రింగ్ రోడ్డు ల కోసం కేటాయించి వరంగల్ నగరాన్ని కొత్త హంగులు దిద్దుకోవడం పట్ల ప్రజలకు ఇంస్టాగ్రామ్,పేస్ బుక్ ట్విట్టర్ ల ద్వారా ప్రచారం చేయాలనీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు వెంటనే ప్రతి ఒక్క కార్యకర్తకి సముచిత స్థానం గౌరవం దక్కేలా చూసుకుంటానని, ప్రతి ఒక్కరికి అవకాశం వచ్చేలా నా వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానని ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని అన్నారు.ప్రజలు ఎంతో నమ్మకంతో ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేసుకోకుండా సంక్షేమ పథకాల అమలులలో దుర్వినియోగం చేస్తే ఎంతటి వారినైనా శిక్షించడంలో ఉపేక్షించేది లేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల, నాయకుల జోలికి ఎవరైనా వచ్చినా వారు ఎంతటి వారైనా చట్టరీత్యా శిక్షించేలా చర్యలు తీసుకుంటున్నాని భరోసా ఇచ్చారు.

# వికాస తరంగిని కార్యకర్తల సమావేశం

- భక్తుల్లో కళలను గుర్తించాలి
- శ్రీ భవాని ప్రసాద్ పిలుపు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్24:** హనంకొండ టీటీడీ కళ్యాణం మండపంలో ఆదివారం ఏర్పాటు చేసిన వికాస తరంగిని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బచ్చు రాధాకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళా శాసనాలతో 2025 జనవరి నుండి వికాస తరంగిణి శాఖల నిర్వహణలో జరిగే మార్పుల గురించి తెలియచేయటానికి, సెంట్రల్ కమిటీ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ అథారిటీ శ్రీమాన్ కే భవానీ ప్రసాద్,సెంట్రల్ కమిటీ సెక్రటరీ శ్రీమాన్ భాస్కర్ ల ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణమండపం,హనుమకొండ నందు సమావేశము ఏర్పాటు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ భావాని ప్రసాద్ మాట్లాడుతూ.. శ్రీరామానుజుల వైభవాన్ని సమతా మూర్తి విశిష్టత, రానున్న రోజుల్లో కార్య కర్తలు ఒక ఆధ్యాత్మిక భావం కలిగి భక్తి ఉద్యమన్ని బలోపేతం చేయాలని కోరారు. సంస్కృతి,కళారాంగాన్ని అందులో కళాకార్లను గుర్తించి నూట ఎనిమిది దివ్యదేశాల్లో వేదికగా కళలు నిర్వహణ చేయాలన్నారు.హారికథలు,సభలు సమావేశాలు నిర్వహణ చేయాలని వేదికపై చెప్పారు.శ్రీ భాస్కర్ మాట్లాడుతూ...సభ్యత్వ నమోదు రూ.200 రుసుము తో మార్పులు వివరించి అట్టి నమోదు ఫార్మాట్ సభ్యులకు అందజేశారు. అనంతరం రాధాకృష్ణ మాట్లాడుతూ....ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యకర్తలు కలిసికట్టుగా రాబోయే వేడుకలు ఘనంగా జరిగేట్టు సూచన చేశారు.కార్యక్రమంలో విటి నర్సంపేట శాఖ బాధ్యులు రంగనాథ స్వామి మాట్లాడుతూ....కుగ్రామాల్లో భక్తి భావం కలిగే విధంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని మా నర్సంపేట నుండి 50 నుండి 100 సభ్యత్వ నమోదు మొదటి దశలో పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామని సభముకంగా చెప్పారు.వివిధ శాఖల వారు వారి వారి అభిప్రాయములు చెప్పి క్రియ శీలకంగా సేవల్లో ముందుండాలని,ఆదృశ్య మాలికలు మహిళలు అతిధులతో పాల్గొనినారు.తనూజ వందన సమర్పణ చేశారు.చివరగా సాపాటు కార్యక్రమంతో కార్యక్రమం ముగిసింది.

# వ్యవసాయ కూలీలకు 12వేల జీవన భృతి ఇవ్వాలి

- అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ ఉపాధ్యక్షులు ముంజంపల్లి వీరన్న



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్24:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60 లక్షల మంది వ్యవసాయ కూలీలకు12వేల వేతన భృతిని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ ఉపాధ్యక్షులు ముంజంపల్లి వీరన్న అన్నారు.సంఘం రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రం నేడు తొర్రూర్,అన్నారం రోడ్డు కూలీలలో పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సంఘం పిలుపులో భాగంగా నవంబర్ 10 నుండి 24 వరకు గ్రామాలలో విస్తృత ప్రచారం, 25నుండి 30 వరకు మండల, డివిజన్ కేంద్రాలను ఆందోళన కార్యక్రమం,డిసెంబర్ 2న జిల్లా కలెక్టరేట్ మందు ధర్నాలు జయప్రదం చేయాలని ఆయన అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం మీద ఆధారపడ్డ కూలీలు సరైన పని దొరకక పట్టణాలకు వలస పోలేక అర్ధ ఆకలతో జీవిస్తున్నారని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, భరించలేని విద్యా,వైద్యం ఖర్చులు వ్యవసాయ కూలీల జీవన విధానంపై తీవ్ర దుష్ప్రభావం చూస్తున్నాయని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కూలీలను గుర్తించి వారికి జీవన భృతి కింద సంవత్సరానికి 12,600 చెల్లిస్తానని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల అన్నారు. వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం చేసి వారిని కార్మికులుగా గుర్తించి భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా 14 కోట్ల మంది వ్యవసాయ కూలీలు ఉన్నారని వారికి సమగ్ర వేతన కూలీల చట్టాన్ని మోడీ సర్కార్ తీసుకురావాలని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.మహబూబాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీల వద్దకు వెళ్లి విస్తృత ప్రచారం చేయాలని,మండల డివిజన్ జిల్లా కేంద్రాలలో జరుగు ఆందోళనలో వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,గజ్జి యాకన్న, వెంకటయ్య,పుల్లయ్య,షరీప్ తదితరులు పాల్గొన్నారు.

